**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ 01.03.2025** **సమయం.12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. 21వ శతాబ్దంలో భారత్ ఆవిర్భవిస్తున్న క్రమాన్ని ప్రపంచం యావత్తు ఆసక్తితో గమనిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. ప్రజలకు తక్కువ ధరలకే మందులు అందించాలన్న తన బాధ్యతను ప్రభుత్వం నేరవేరుస్తోందని కేంద్ర ఆరోగ్య మంత్రి జే పీ నడ్డా చెప్పారు.
3. ఉత్తరాఖండ్ లో మంచుచరియలు విరిగి పడ్డ చోట చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు సహాయ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.
4. **Women's Premier League** క్రికెట్ టోర్నమెంట్ లో ఈరోజు ఢిల్లీ CAPITALS జట్టు రాయల్ CHALLENGERS బెంగళూరు జట్టుతో తలపడుతుంది.

## REV. PM-NXT CONCLAVE

21వ శతాబ్దంలో భారత్ ఆవిర్భవిస్తున్న క్రమాన్ని ప్రపంచం యావత్తు ఆసక్తితో గమనిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని భారత మండపంలో ఈరోజు 2025 నెక్స్ట సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన ప్రపంచవ్యాప్తంగా ప్రజలు భారత్ ను గురించి పరిచయం చేసుకునేందుకు మన దేశానికి రావాలని భావిస్తున్నారని అన్నారు. మనదేశంలో నిరంతరాయంగా సానుకూలమైన వార్తలు వినవస్తుంటాయని రోజు కొత్త విషయాలు జరుగుతాయి కనుక వార్తలను ప్రత్యేకంగా కృత్రిమంగా తయారు చేయవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. ఐక్యతకు సంకేతం సమ్మిళిత ప్రదేశమైన మహాకుంభ ప్రయాగరాజ్ లో ముగుస్తుందని ఒక నది ఒడ్డున తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నగరంలో కోట్లాదిమంది ప్రజలు ఏ విధంగా పవిత్ర స్నానాలు చేశారు ప్రపంచం అంతా దిగ్భ్రాంతి చెందిందని ఆయన అన్నారు.

------------బైట్ – మోదీ----------

ఒకల్ ఫర్ లోకల్ ఫర్ గ్లోబల్ అనే నినాదాలు దేశానికి ఈనాడు ఆ దార్శనికత  వాస్తవ రూపం దాలుస్తోందని ప్రధానమంత్రి అన్నారు. ఆయుష్ ఉత్పత్తులు యోగా స్థానిక ఉత్పత్తుల నుంచి భౌగోళికమైన హోదా సాధించాయని అనేక దశబ్దాలుగా ప్రపంచం భారత్ తన బ్యాక్ ఆఫీస్ అంటూ చులకనతో వ్యవహరించినప్పటికీ ఈనాడు ప్రపంచంలో కొత్త ప్రధాన కర్మాగారంగా దేశం ఆవిర్భవిస్తుందని ఆయన అన్నారు.

------------బైట్ – మోదీ----------

ప్రపంచానికి మన దేశం కేవలం వర్క్ ఫోర్స్ మాత్రమే కాదని ఒక ప్రపంచ శక్తి వరల్డ్ ఫోర్స్ అని మోడీ వ్యాఖ్యానించారు మన దేశం గతంలో దిగుమతి చేసుకున్న అనేక వస్తువులను ఇప్పుడు స్థానికంగా ఉత్పత్తి చేస్తున్నామని ఈ ఉత్పత్తులకు ఎగుమతి కేంద్రంగా కూడా మన దేశం తయారైందని ఆయన చెప్పారు. స్థానిక మార్కెట్లకి ఇదివరకు పరిమితమైన రైతులు ఇప్పుడు తమ పంటలను భౌగోళిక మార్కెట్లకు పంపగలుగుతున్నారని ప్రధానమంత్రి అన్నారు. కనీస ప్రభుత్వం గరిష్ట పాలన అనే నినాదంతో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేస్తున్నామని ఆయన చెప్పారు. 2020 జాతీయ విద్యా విధానం గురించి ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి భారత దేశంలో యువజనలు అత్యధిక ప్రాధాన్యత అని టెక్స్ట్ బుక్స్ లో పరిజ్ఞానాన్ని దాటి ఆలోచించే అవకాశం నీ విద్యార్థులకు నూతన విద్యా విధానం ఇచ్చిందని ప్రధానమంత్రి చెప్పారు.

NSD

-----------------------------------

**DAY HM - MANIPUR MEETING**: మణిపూర్ లో భద్రతా పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రస్తుతం న్యూఢిల్లీలో ఒక సమావేశం నిర్వహిస్తున్నారు. మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా హోమ్ కార్యదర్శి గోవిందమోహస్ ఇంటలిజెన్స్ బ్యూరో డైరెక్టర్

తపన్ కుమార్ దేఖ ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరవుతున్నారు. మణిపూర్లో గత నెల రాష్ట్రపతి పాలన విధించిన అనంతరం ఇది తొలి సమీక్ష సమావేశం.

**NSD**

-----------------------------------

**NADDA PATEL - JAN AUSHADHI:** ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ యోజన కి చెందిన రథాన్ని మరో 10 వాహనాలను కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాశం ఈరోజు జెండా ఊపి ప్రారంభించారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈరోజు నుంచి ఈ నెల 7వ తేదీ వరకు జన ఔషధ జనచేతన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈనెల 7వ తేదీన జన ఔషధీ దినోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య మంత్రి ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజనను ఒక ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు. తమ బంధువులు స్నేహితులతో దీని గురించిన సమాచారం పంచుకోవడం ద్వారా అందరూ ఆ ప్రయోజనాలు పొందేలా చూడాలని నడ్డా చెప్పారు మందులను ప్రజలకు తక్కువ ధరలకే అందించడం ప్రభుత్వం బాధ్యతని ప్రభుత్వం ఆ బాధ్యతను నిర్వర్తించిందని ఆరోగ్య మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సహాయ మంత్రి అను ప్రియా పటేల్ ఔషధ విభాగం జన ఔషధీ జన చేతన వారోత్సవాలను నిర్వహిస్తోందని చెప్పారు 2014లో దేశంలో కేవలం 80 జన ఔషధీ కేంద్రాలు ఉండేవని ఈనాడు దేశంలో వివిధ ప్రాంతాల్లో 15 వేలకు పైగా జన ఔషధీ కేంద్రాలు ఉన్నాయని ఆమె చెప్పారు.

**NSD**

-----------------------------------

**J&K-BUDGET SESSION**: జమ్మూ కాశ్మీర్లో కాంగ్రెస్ పార్టీ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు ముందు రేపు తన శాసనసభాపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

ఈ మేరకు పార్టీ చీఫ్ విప్ బందీపుర ఎమ్మెల్యే నిజాముద్దీన్ బట్ అందరూ ఎమ్మెల్యేలకు లేఖ రాస్తూ జమ్మూలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశానికి హాజరవ్వాల్సిందిగా చెప్పారు. నేషనల్ కాన్ఫరెన్స్ కూడా తన శాసనసభాపక్ష సమావేశాన్ని రేపు నిర్వహించవచ్చు జమ్మూలోని వజారత్ రోడ్డులో ముఖ్యమంత్రి అధికార నివాసంలో ఈ సమావేశం జరుగుతుంది.

**NSD**

------------------------------------

**UTTARAKHAND- RESCUE**: ఉత్తరాఖండ్ చమోలి జిల్లాలో మంచు చరియలు విరిగిపడ్డ చోటా సహాయ రక్షణ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇంతవరకు 47 మంది కార్మికులను కాపాడగా మరొక ఎనిమిది మంది ఆచూకీ కోసం రక్షణ చర్యలు కొనసాగిస్తున్నారు. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి జోషి మటుకు వెళ్లి సహాయ రక్షణ చర్యలను స్వయంగా పర్యవేక్షించనున్నారు. ఇదిలా ఉండగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రితో ఫోన్లో మాట్లాడి ప్రస్తుతం జరుగుతున్న సహాయ చర్యలను సమీక్షించారు. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితి ముఖ్యంగా వర్షం మంచుపాతం గురించి ప్రధానమంత్రి అడిగి తెలుసుకున్నారు.

**NSD**

------------------------------------

**PAKISTAN – BLAST**: పాకిస్తాన్లోని ఖైబర్ పక్తున్ ఖ్వా రాష్ట్రంలో ఒక మసీదులో జరిగిన ఆత్మాహుతి దాడిలో ఒక మత గురువు ఆరుగురు ప్రజలు మరణించారు. నిన్న శుక్రవారం ప్రార్థనల సమయంలో ఈ దాడి జరిగింది. రంజాన్ పవిత్ర మాసం ప్రారంభానికి ముందు శుక్రవారం ప్రార్థనల సమయంలో ఈ దాడి జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహాబ్ ఆలీషా ధ్రువీకరించారు. ఈ దాడిలో హమీదుల్ హక్ అనే మత గురువు మరణించినట్లు తెలియజేశారు.

**NSD**

------------------------------------

**WOMENS PREMIER LEAGUE** మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్ లో నిన్న రాత్రి బెంగళూరులోని ఎం చిన్న స్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ముంబై ఇండియన్స్ ను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఇంకా 9 టికెట్లు 33 బంతులు మిగిలి ఉండగానే 124 పరుగుల విజయ లక్ష్యాన్ని చేరుకుంది. ఈరోజు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు చిన్నస్వామి స్టేడియంలో సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాలకు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడుతుంది. నిన్నటి విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ విమెన్ ప్రీమియర్ లీగ్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోగా ముంబై ఇండియన్స్ జట్టు రెండవ స్థానానికి చేరుకుంది.

**NSD**

-----------------------------------